బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి తాతా మధు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్

దుమ్ముగూడెం, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని ఖమ్మం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ భద్రాచలం ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి తాతా మధు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ ఇంట్లో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుతో కలిసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి నియోజకవర్గం అభివృద్ధిలో ముందడుగు వేస్తున్నదని, అందులో భాగంగా భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు, ప్రజాప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని, దీనికి ప్రజల ఆదరాభిమానాలు, మద్దతు కావాలని, తెల్లం గెలుపును సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ.జానీపాషా, ఉపాధ్యక్షుడు తునికి కామేశ్, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకటయ్య, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సర్పంచ్ భూక్యా చందు, మట్టా వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, కార్యదర్శులు కణితి లక్ష్మణ్, జుంజూరు జయసింహ, యూత్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లాడి వెంకట్, గంగరాజు, రైతు కమిటీ కార్యదర్శి జోగా వెంకటరమణ(బుజ్జి), నాయకులు నర్సింహారావు, కొత్తూరు సీతారామారావు, సిల్వకుమార్, కిరణ్, పాయం వెంకటేష్, భద్రాచలం నాయకుడు బొలిశెట్టి రంగారావు, నర్సింహారావు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 3: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు నిత్య కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర కార్యక్రమాలను యథావిధిగా జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నయీమ్

అశ్వాపురం, అక్టోబర్ 3: మండలానికి చెందిన షేక్ నయీమ్ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర కేసీఆర్ సేవాదళ్ బాధ్యులు షేక్ నయీమ్‌ను కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పదవిని అప్పగించిన సేవాదళ్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యువతకు క్రీడా సామగ్రి పంపిణీ

యువతకు క్రీడా సామగ్రి అందిస్తున్న ఎంపీపీ

పినపాక, అక్టోబర్ 3: ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా ప్రాంగాణాలకు క్రీడా సామగ్రిని ఎంపీపీ గుమ్మడి గాంధీ మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో యువతకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో క్రీడాకారులకు పెద్దఎత్తున క్రీడా సామగ్రి అందిస్తున్నట్లు వివరించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రాశేఖర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, ఎంపీటీసీ సత్యం, నాయకులు వాసుబాబు, రాము పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న ఎంపీపీ రేగా కాళిక

కరకగూడెం, అక్టోబర్ 3: మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన మరే నరసింహారావుకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.12వేల చెక్కును మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళిక లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా ఇస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజబాబు, సురేశ్, ప్రభాకర్, కృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమ్మక్క మృతికి నివాళి

కరకగూడెం, అక్టోబర్ 3: మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొమరం సత్యనారాయణ మాతృమూర్తి సమ్మక్క(80) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమ్మక్క మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ రేగా కాళిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమయ్య, నాయకులు సత్యనారాయణ, నేతాజీ, హరికృష్ణ, వేణు ఉన్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రేణుకారెడ్డి

పర్ణశాల, అక్టోబర్ 3: ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, వారి నుంచి మంచి స్పందన లభిస్తోందని పర్ణశాల డాక్టర్ రేణుకారెడ్డి అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని పర్ణశాల పీహెచ్‌సీలో ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు మాత్రమే వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు పర్ణశాల పీహెచ్‌సీలో ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తామన్నారు. క్యాన్సర్ వ్యాధులకు పరీక్షలు, డయాగ్నస్టిక్, మూత్ర పరీక్షలు, రుతు క్రమ సంబంధించిన పరీక్షలు, శరీర బరువు సంబంధించిన పరీక్షలు, మెనోపాజ్ పరీక్షలు, లైంగిక వ్యాధులు పరీక్షలు, సూక్ష్మ పోషక విలువల పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రక్త పరీక్షలు నిర్వహించిన తర్వాత వ్యాధి నిర్ధారణ బట్టి వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి వైద్య పరిశీలన నిమిత్తం పంపిస్తామని డాక్టర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే పల్లె రోడ్లు అభివృద్ధి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ

అశ్వాపురం, అక్టోబర్ 3: బీఆర్ఎస్ పాలనలో పల్లె రోడ్లు అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ అన్నారు. మండలంలోని జగ్గారం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లెలు, పట్టణాల్లో శరవేగంగా అంతర్గత రహదారుల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నాయకులు దైదా నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, సర్పంచ్ సున్నం రాంబాబు, ఏనుగుల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు లంకెల రమేశ్, బొల్లు కొండలు, బొల్లు సతీశ్, జెన్నీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ అందజేత

సారపాక, అక్టోబర్ 3: సారపాక పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన బానోత్ కావేరి సారపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. చదువులో ప్రతిభ కనబరుస్తుండటంతో సారపాక ఐటీసీ అనుబంద రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఐటీసీ అడ్మిన్ అధికారి చెంగల్‌రావు చేతులమీదుగా కావేరికి సైకిల్ వితరణగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ బాధ్యులతోపాటు ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ శ్రీను పాల్గొన్నారు.

MOHAMMADIYA
INSTITUTIONS, Arempula, KHAMMAM.
Pharm.D, B.Pharm, M.Pharm, B.Ed.
SEATS AVAILABLE
9848090091, 9989788088

భద్రాద్రికి చేరిన బతుకమ్మ చీరెలు

భద్రాచలం, అక్టోబర్ 3: ఆడబిడ్డలకు దసరా కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరెలు మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నాయి. ప్రభుత్వం 2017లో బతుకమ్మ చీరెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. నాటి నుంచి ప్రతి సంవత్సరం దసరాకు ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నది. అందులో భాగంగా ఈ నెల 12న బతుకమ్మ చీరెల పంపిణీ జరగాల్సి ఉంది. అయితే త్వరలో ఎన్నికల కోడ్ అమలు కానున్న నేపథ్యంతో బుధవారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. 250 రకాల డిజైన్లతో చీరెలను తయారు చేశారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు. నేడు లాంఛనంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టి, అనంతరం వీటిని చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

లబ్ధిదారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

సారపాక, అక్టోబర్ 3: కరెంటు కనెక్షన్ ఉన్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు కు ధ్రువీకరణ పత్రాలను సారపాక ఏఈ కార్యాలయంలో, బూర్గంపహాడ్ సబ్‌స్టేషన్‌లోని కరెంటు కార్యాలయాల్లో గాని అందించాలని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ మంగళవారం తెలిపారు. సారపాక క్లస్టర్‌కు సంబంధించి సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి, మోతేపట్టీనగర్, కృష్ణసాగర్, ముసలిమడుగు పంచాయతీల పరిధిలోని సారపాక కార్యాలయంలో అందించాలని, బూర్గంపహాడ్, మోరంపల్లి బంజర, సోంపల్లి, లక్ష్మీపురం, టేకులచెరువు, నకిరిపేట, పినపాక పట్టీనగర్, ఉప్పుసాక పంచాయతీల పరిధిలో బూర్గంపహాడ్ సబ్‌స్టేషన్‌లో అందించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక రాయితీలకుల ధ్రువీకరణ పత్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. మీటర్లు కలిగిన లబ్ధిదారుడు చనిపోతే మరణ ధ్రువీకరణ పత్రంతోపాటు అతని వారసులు కుల ధ్రువీకరణ పత్రం అందించవచ్చని పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ కళాశాల కార్యక్రమం

స్వచ్ఛ కళాశాలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

మణుగూరు టౌన్, అక్టోబర్ 3: మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండడంతో పాటు వాటికి కారణమైన బ్యాక్టీరియాపై పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★ఖమ్మం, విల్లకల్లు వంటి పట్టణాలకు చేరువలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వత్సవాయి మండల కేంద్రంలో గల మా వెంచర్‌లో 100 గజాల ఇండ్ల స్థలం కేవలం : 4,50,000/- మాత్రమే, సంప్ర : 9030644798
KMM

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.